క్లుప్తంగా

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

● ఏసీపీ నారాయణ



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ నారాయణ

ఖలీల్‌వాడి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఏసీపీ నారాయణ తెలిపారు. నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట పట్టణానికి చెందిన మోక్ష్ అనే వ్యక్తి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ శుక్రవారం ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటుతో వన్‌టౌన్, ట్రాఫిక్ పీఎస్, మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందున ప్రజల దాహార్తి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పసుపు బోర్డు కార్యదర్శికి సన్మానం



భవానిశ్రీని సన్మానిస్తున్న సభ్యులు

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్‌కు మొదటి సారిగా అధికారిక పర్యటనకు వచ్చిన జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి, ఐఏఎస్ అధికారిణి భవానిశ్రీని శుక్రవారం తెలంగాణా ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు కలిసి సన్మానించారు. పసుపు పంటకు కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రతినిధులు రామ్మోహన్‌రావు, ఈవీఎల్ నారాయణ, ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, లావు వీరయ్య, చక్రపాణి తదితరులు ఉన్నారు.

శిలాశాసనాలను కాపాడుకోవాలి



శిల్పాలను పరిశీలిస్తున్న శివనాగిరెడ్డి

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని తిలక్ గార్డెన్ పురావస్తు ప్రదర్శనశాలలో ఉన్న అపురూప శిల్పాలు శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన వస్తువులను పరిరక్షించుకోవాలని చరిత్ర పరిశోధకులు శివనాగిరెడ్డి అన్నారు. నగరంలోని మ్యూజియం, నీలకంఠేశ్వరాలయం కోనేరుపైన ఉన్న శిల్పాలను, నంది విగ్రహం, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న శిల్పాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. మ్యూజియంలోని అమూల్య సంపదను సంరక్షించడానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన వెంట జిల్లా పరిశోధకులు కందకుర్తి ఆనంద్, మ్యూజియం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి జనగామ చంద్రశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో అయోధ్య సాధువుల పూజలు



పూజలు చేస్తున్న సాధువు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం సారంగాపూర్‌లో ఉన్న హరిహరాత్మక బాలాక రామ్ రామానంద ఆశ్రమంలో శుక్రవారం అయోధ్య సాధువులు పూజలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి మంగళ్‌దాస్ మహరాజ్‌తో పాటు సాధువులు ప్రత్యేకంగా ధుని ఏర్పాటు చేసి పూజలు చేపట్టారు. అనంతరం హోలీ వేడుకలను నిర్వహించారు. నర్సింగ్ దాస్ మహరాజ్, భక్తులు బిల్లు బాయ్, ఆనంద్, గౌతం, చోటా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ గ్రామ పరిధిలోని మారుతి నగర్‌లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ. 5,230 నగదుతో పాటు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.



సిరికొండలో హోలీ వేడుకల్లో యువకులు



సిరికొండ: రావుట్లలో



జక్రాన్‌పల్లి: పడకల్‌లో..



దుబాయిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ కార్మికులు



నగరంలోని రైల్వేగేట్ చౌరస్తాలో..

హోలీ..రంగేలి



కాకతీయ హాస్టల్‌లో హోలీ ఆడుతున్న విద్యార్థులు

- ఊరూవాడా సంబురాలు చేసుకున్న ప్రజలు
- చిన్నారులు, యువకుల కేరింతలు

సాక్షి నెట్‌వర్క్: హోలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రజలు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోలీ వేడుకల్లో యువత, మహిళలు, చిన్నారులు, ప్రజలు సరదాగా గడిపారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, అధికారులు, వ్యాపారస్తులు, ప్రజలు సందడి చేశారు. మహిళలు, యువతులు ఆటపాటలతో ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకొని రంగులు చల్లుకున్నారు. నృత్యాలు చేస్తూ పట్టణంలో, గ్రామాల్లో సందడిగా గడిపారు. పోలీసులు పలు చోట్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. దుబాయిలో తెలంగాణ కార్మికులు హోలీ వేడుకలను అక్కడ ఘనంగా జరుపుకొన్నారు. హోలీ పండుగ రోజున లక్ష్మీనారాయణ పూజలు చేయడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని కొనసాగిస్తూ పలువురు గృహిణులు ఇళ్లల్లో పూజలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో హోలీ సందర్భంగా సంబురాలు చేపట్టారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో ప్రార్థన చేసిన అనంతరం స్వయం సేవకులు ర్యాలీగా బయలుదేరి సీనియర్ సంఘ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారికి గౌరవ సత్కారము ద్వారా హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో..



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



ధర్పల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు



వినాయక్‌నగర్‌లోని అమరవీరుల పార్క్‌లో



హోలీ ఆడుతున్న సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు



జిల్లా కేంద్రంలోని గోశాలలో..



హోలీ సంబురాల్లో మార్వాడీ యువకులు



నగరంలోని పీఆర్టీయూ భవన్‌లో..



ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయం ఎదుట హోలీ ఆడుతున్న కార్యకర్తలు



నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



మహాలక్ష్మినగర్‌లో..









నగరంలోని ఉమామహేశ్వరభవన్‌లో హోలీ వేడుకల్లో యువత, మహిళలు

సంపత్ మృతిపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య, నాయకులు

నిజామాబాద్ సిటీ/ ఖలీల్‌వాడి: పోలీస్ కస్టడీలో ఉన్న సంపత్ మృతిపై విచారణ చేపట్టాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్(31) జగిత్యాల జిల్లా శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్‌పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. జిల్లా నిరుద్యోగులను మోసం చేసి విదేశాలకు పంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంపత్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు. గురువారం రాత్రి అతని ఆరోగ్యం బాగా లేకపోవడంతో పోలీసులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా పోలీస్ కస్టడీలో ఉన్న వ్యక్తి మృతి చెందడం బాధాకరమని సీపీఐఎంఎల్, సీపీఎం, బహుజన లెఫ్ట్ పార్టీ నాయకులు అన్నారు. ఈ ఘటనలో బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులను బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, తెలంగాణ వడ్డెర యువజన సంఘం రాష్ట్ర నాయకుడు సాయి కుమార్ ఆస్పత్రిలో పరామర్శించారు. సంపత్ మృతికి కారుకులైన వారిపై విచారణ చేపట్టి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, సీపీఎంఎల్ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల పాపయ్య కోరారు.

‘జగదీశ్వర్‌రెడ్డి సస్పెన్షన్ తగదు’



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య, నాయకులు

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకు శాసనసభ నుంచి ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం తగదని ధర్పల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ అన్నారు. డిచ్‌పల్లి మండల బర్దిపూర్ చౌరస్తాలో జగదీశ్వర్‌రెడ్డి సస్పెండ్‌ను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అడిగితే సస్పెండ్ చేయడం అమానుషమని అన్నారు. తక్షణమే జగదీశ్వర్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేసి శాసనసభలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శక్కరి కొండ కృష్ణ, పద్మారావు, దాసు, లక్ష్మీనర్సయ్య, రమేశ్, లింగం, దీప, బుచ్చమ్మ, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కుస్తీపోటీలు



బొప్పాపూర్‌లో తలపడుతున్న మల్లయోధులు

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ప్రతి ఏడాది హోలి సందర్భంగా గ్రామంలో కామ దహనం, హోలి రోజు కుస్తీ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పట్ల సురేశ్, మాజీ జెడ్పీటీసీ నారోజి గంగారాం, గ్రామ పెద్దలు గంగారాం, సురేందర్, సంతోష్ పటేల్, పాపయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

లొంకలో జిల్లా జడ్జి పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న జడ్జి

సిరికొండ: మండలంలోని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం జిల్లా జడ్జి సునీత కుంచాల దర్శించుకున్నారు. గర్భాలయంలో శివలింగానికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు జడ్జికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆర్మూర్ కోర్టు జడ్జి వేముల దీప్తి, తదితరులు ఉన్నారు.

పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

రెంజల్(బోధన్): మండలంలోని నీలా శివారులో శుక్రవారం అధికారులు వరి పంటను పరిశీలించారు. వ్యవసాయ, నీటి పారుదల శాఖల అధికారులు పెద్ద వాగు కింద రైతులు సాగు చేసిన పంటలను సందర్శించారు. బోరు బావి సౌకర్యం లేకుండా వరిపంట వేయడంతో ఎండిపోతుందని, కాలువ నీటి పారకం సైతం లేకపోవడంతో ఓ రైతుకు చెందిన పొలం బీటలు వారుంతుందని పేర్కొన్నారు. చుట్టూ పక్కలా రైతులకు చెందిన బోర్ల నుంచి నీటిని తీసుకుని పంటను కాపాడుకోవాలని సదరు రైతుకు అధికారులు సూచించారు. ఒక్క రైతుకు తప్ప మిగిలిన రైతుల పంటలకు ఎలాంటి నష్టం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావ్, ఏఈఓ భుజేందర్, ఏఈవో సాయిలు, మాజీ వైస్ ఎంపీపీ యోగేశ్, రైతులు పాల్గొన్నారు.

కాల్వకు మరమ్మతులు చేయించిన రైతులు



జేసీబీతో కాల్వ మరమ్మతులు చేయిస్తున్న రైతులు

రెంజల్(బోధన్): మండలంలోని నీలా క్యాంప్ శివారులో నిజాంసాగర్ కాల్వకు ఆయకట్టు రైతులు శుక్రవారం జేసీబీతో మరమ్మతులు చేయించుకున్నారు. పంటలకు సాగు నీరందించే పంట కాల్వ పూడుకపోవడంతో చివర ఆయకట్టుకు నీరందక రైతులు సాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయకట్టు రైతులు పంటను కాపాడుకునేందుకు జేసీబీతో కాల్వ మరమ్మతులు చేయించుకోవడంతో చివరి వరకు నీరందుతుందని కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు పేర్కొన్నారు. రైతులు ఆరోగ్య రాజు, బెల్లంకొండ ఫ్రాంచెస్‌రావులు పనులను పర్యవేక్షించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	82,047	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దిల్‌రూబా(తెలుగు)-11.00, 4.35, 7.30, 10.25 -ఛావా(హిందీ)-1.40
స్క్రీన్-2	యుగానికి ఒక్కడు(తెలుగు)-11.00, 4.40 కోర్ట్(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	ఆఫీసర్ ఆన్ డ్యూటీ (తెలుగు)-1.30, 7.30 -ఛావా(తెలుగు)-4.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00, 4.15 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.20 కోర్ట్(తెలుగు)-7.35, 10.40
స్క్రీన్-2	కోర్ట్(తెలుగు)-10.00, 4.25 ఛావా(తెలుగు)-1.05, 7.30 ఛావా(హిందీ)-10.50
స్క్రీన్-3	ఛావా(హిందీ)-10.30, 1.50 ల్యాంప్(తెలుగు)-5.10 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.35 యుగానికి ఒక్కడు(తెలుగు)-10.45
స్క్రీన్-4	దిల్‌రూబా(తెలుగు)-10.15, 4.10, 7.20, 10.30 1000 వాలా(తెలుగు)-1.25
లలితామహల్	కోర్ట్ (తెలుగు)
దేవి	దిల్‌రూబా(తెలుగు)
నటరాజ్	యుగానికి ఒక్కడు (తెలుగు)
విజయ్	ఛావా (తెలుగు)